ప్రతి అక్షరం ప్రజాహితం

RNI No: APTEL -2023/89112 www.andhrapragathi.com

# నేటి ఆంధ్రప్రగతి


తెలుగు దినపత్రిక

సంపుటి - 02 సంచిక - 68 పేజీలు - 04 వెల - 04/- మంగళవారం 17 డిసెంబర్ 2024

# 2026 అక్టోబర్ నాటికి పోలవరం పూర్తి




ఏలూరు/ పోలవరం,డిసెంబర్16ఆంధ్ర ప్రగతి :
పోలవరం ప్రాజెక్ట్ ను ఎట్టిపరిస్థితులలోనూ 2026, అక్టోబర్ నాటికి పూర్తి చేసేలా లక్ష్యాన్ని నిర్దేశించుకుని ముందుకు వెళు తున్నామని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు చెప్పారు. సోమవారం పోలవరం ప్రాజెక్ట్ పనులపై అధికారులతో సమీక్షించిన అనంతరం పాత్రికేయుల సమావేశంలో ముఖ్యమంత్రి మాట్లాడారు.



ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు నాయుడు మాట్లాడుతూ పోలవరం ప్రాజెక్ట్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజల జీవనాడి అన్నారు. ఈ ప్రాజెక్ట్ ను నిర్దేశించిన సమయంలోగా పూర్తి చేసేందుకు అంతర్జాతీయ నిపుణుల కమిటీ, కేంద్ర జలసంఘం, పోలవరం ప్రాజెక్ట్ అథారిటీ తో చర్చించామని, ప్రాజెక్ట్ నిర్మాణ పనులకు దశల వారీగా లక్ష్యాలను నిర్దేశించుకుని 2026, అక్టోబర్ నాటికి పూర్తి చేస్తామన్నారు. డయాఫ్రమ్ వాల్, ఈ సి ఆర్ ఎఫ్ నిర్మాణ పనులను సమాంతరంగా చేపట్టవచ్చని నిపుణులు సూచించారన్నారు..

మిగతాది 2లో...



## దశలవారీ లక్ష్యాల కార్యాచరణ విడుదల

పోలవరం ప్రాజెక్ట్ రాష్ట్ర ప్రజల జీవనాడి

పోలవరం, అమరావతి రాష్ట్రానికి రెండు కళ్ళు

2025, ఏప్రిల్ నాటికి 16, 400 ఎకరాల భూసేకరణ పూర్తి చేయాలనీ లక్ష్యం

ఆర్ అండ్ ఆర్ 2026 నాటికి పూర్తి చేయాలనీ ప్రణాళిక సిద్ధం

-ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు

# లోక్‌సభ ముందుకు నేడు జమిలి బిల్లు

సభలో ప్రవేశ పెట్టనున్న న్యాయశాఖ మంత్రి

అనంతరం జెపిసికి పంపేందుకు సిద్ధం



న్యూఢిల్లీ,డిసెంబర్16ఆంధ్ర ప్రగతి :
దేశంలో జమిలి ఎన్నికల నిర్వహణకు సంబంధించి రూపొందించిన రెండు కీలక బిల్లులకు కేంద్ర కేబినెట్ ఆమోదం తెలిపిన నేపథ్యంలో ఒకే దేశం-ఒకే ఎన్నిక లక్ష్యంతో దేశమంతా ఒకేసారి నిర్వహించే జమిలి ఎన్నికలపై లోక్‌సభలో బిల్లులను ప్రవేశపెట్టేందుకు కేంద్రం సిద్ధమైనట్లు తెలిసింది. మంగళవారం లోక్‌సభలో ఈ బిల్లులను ప్రవేశ పెట్టనున్నట్లు ప్రభుత్వ వర్గాలు తాజాగా వెల్లడించాయి. కేంద్ర న్యాయశాఖ మంత్రి అర్జున్ రామ్ మేఘ్వాల్ 129వ రాజ్యాంగ సవరణ బిల్లు కింద జమిలి బిల్లును ప్రవేశపెట్టనున్నట్లు తెలిపాయి. ఆ తర్వాత దీనిని చర్చ కోసం జాయింట్ పార్లమెంటరీ కమిటీకి పంపనున్నారు. వాస్తవానికి రాజ్యాంగ (129వ సవరణ) బిల్లు, కేంద్ర పాలిత ప్రాంత చట్టాల సవరణ బిల్లును సోమవారం సభలో మిగతాది 2లో...

## పోలవరంపై చంద్రబాబు అబద్ధాలు

మండిపడ్డ మాజీమంత్రి అంబటి రాంబాబు



గుంటూరు,డిసెంబర్16ఆంధ్ర ప్రగతి :
పోలవరం ప్రాజెక్టు విషయంలో మరోసారి కూటమి సర్కార్.. వైసీపీ మధ్య మాటల యుద్ధం ప్రారంభమైంది.. పోలవరం ప్రాజెక్టును పరిశీలించిన సీఎం చంద్రబాబు.. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో.. గత ప్రభుత్వంపై ఆరోపణలు గుప్పించిన నేపథ్యంలో.. మాజీ మంత్రి, వైసీపీ నేత అంబటి రాంబాబు కౌంటర్ ఎటాక్‌కు దిగారు.. పోలవరం పర్యటన తర్వాత చంద్రబాబు చేసిన వ్యాఖ్యలు ఆశ్చర్యం కలిగించాయి..మిగతాది 2లో...

# సీఎం చంద్రబాబుతో డిప్యూటీ సీఎం భేటీ

పలు కీలక అంశాలపై చర్చ

నాగబాబును మంత్రి వర్గంలో చోటుపై ఆరా

నాగబాబుకు కేటాయించే శాఖపై కసరత్తు



అమరావతి,డిసెంబర్16ఆంధ్ర ప్రగతి :
ఏపీ సీఎం చంద్రబాబుతో డిప్యూటీ సీఎం పవన్ భేటీ అయ్యారు. పలు కీలక అంశాలపై ఈ చర్చలో ప్రస్తావనకు వచ్చినట్టు తెలుస్తోంది. మరోవైపు నాగబాబును మంత్రి వర్గంలోకి తీసుకోవాలని నిర్ణయించిన నేపథ్యంలో ఆయనకు కేటాయించే శాఖలపై కూడా ఈ భేటీలో చర్చించినట్టు తెలుస్తోంది. చంద్రబాబుతో జరిగిన భేటీలో ప్రధానంగా పవన్ కళ్యాణ్ శాఖకు సంబంధించి అంశాల్లో జరుగుతున్న పరిణామాలపై చర్చించారు. త్వరలో జరిగే సహకారం సంఘాల ఎన్నికల్లో అనుసరించాల్సిన వ్యూహాలపై చర్చించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుతో డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ భేటీ అయ్యారు. రాజ్యసభ ఎన్నికలు పూర్తవడం, కొత్త సభ్యులు కొలువుదీరిన నేపథ్యంలో నాగబాబును మంత్రి వర్గంలోకి తీసుకోవాలనే నిర్ణ?యంపై ఈ భేటీలో చర్చించినట్టు తెలుస్తోంది. చంద్రబాబుతో జరిగిన భేటీలో నామినేటెడ్ పదవుల తుది జాబితాను ఖరారు చేయడంతో పాటు ఇతర అంశాలపైనా చర్చించినట్లు తెలుస్తోంది. ఇటీవల జరిగిన సాగునీటి సంఘాల ఎన్నికల్లో కూటమి ఘన విజయం సాధించిన నేపథ్యంలో రాబోయే సహకార ఎన్నికల్లోనూ ఇదే తరహా సమన్వయం కొనసాగించాలని ఇరువురు నేతలు ఓ నిర్ణయానికి వచ్చినట్లు తెలుస్తోంది.




## నేటి నుంచి అంగన్‌వాడీల్లో ఆధార్ క్యాంపులు

ఏపీ వ్యాప్తంగా లక్షల్లో ఆధార్ లేని చిన్నారులు

దాదాపు 12లక్షల మంది చిన్నారుల గుర్తింపు

అమరావతి,డిసెంబర్16ఆంధ్ర ప్రగతి :
ఆంధ్రప్రదేశ్‌లో పెద్ద సంఖ్యలో చిన్నారులకు ఆధార్ కార్డులు లేకపోవడంతో రాష్ట్ర వ్యాప్తంగా అంగన్ వాడీ కేంద్రాల్లో ప్రత్యేక క్యాంపుల్ని నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయించింది. గ్రామ, వార్డు సచివాలయ సిబ్బందితో డిసెంబర్ 3, 4 వారాల్లో ఇందుకోసం స్పెషల్ క్యాంపులు నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయించింది. మిగతాది 2లో...

# ఏపీలో నేడు రాష్ట్రపతి ద్రౌపది ముర్ము పర్యటన

మంగళగిరి ఎయిమ్స్ తొలి స్నాతకోత్సవం

హాజరుకానున్న రాష్ట్రపతి ముర్ము



న్యూఢిల్లీ,డిసెంబర్16ఆంధ్ర ప్రగతి :
ఈ కార్యక్రమంలో పాల్గొంటున్న ఏపీ గవర్నర్ నజీర్, సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్
రాష్ట్రపతి ద్రౌపది ముర్ము నేడు (డిసెంబరు 17) ఏపీలో పర్యటించనున్నారు. ఉదయం 11.30 గంటలకు రాష్ట్రపతి ముర్ము విజయవాడ గన్నవరం ఎయిర్ పోర్టుకు రానున్నారు. మంగళగిరిలోని ఆలిండియా ఇన్ స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ (ఎయిమ్స్) తొలి స్నాతకోత్సవంలో పాల్గొంటారు. ఈ కార్యక్రమానికి ఏపీ గవర్నర్ అబ్దుల్ నజీర్, ముఖ్యమంత్రి చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ కూడా హాజరుకానున్నారు.కాగా, ఈ స్నాతకోత్సవంలో ముర్ము 49 మంది వైద్య విద్యార్థులకు పట్టాలు, నలుగురు విద్యార్థులకు గోల్డ్ మెడల్స్ ప్రదానం చేయనున్నారు. ఈ కార్యక్రమం ముగిసిన అనంతరం ముర్ము సాయంత్రం 4.15 గంటలకు గన్నవరం నుంచి హైదరాబాద్ వెళతారు.

# రాజధాని నిర్మాణాలకు సీఆర్డీఏ ఆమోదం

103 ఎకరాల్లో ఏపీ అసెంబ్లీ నిర్మాణం: మంత్రి నారాయణ

సీఎం చంద్రబాబు నేతృత్వంలో 43వ సీఆర్డీఏ సమావేశం

రాజధాని నిర్మాణానికి రూ.62 వేల కోట్లు ఖర్చవుతుందన్న మంత్రి

అమరావతి,డిసెంబర్16ఆంధ్ర ప్రగతి :
ముఖ్యమంత్రి చంద్రబాబు నేతృత్వంలో ఈ సాయంత్రం 43వ సీఆర్డీఏ సమావేశం జరిగింది. రాష్ట్ర పట్టణాభివృద్ధి, పురపాలక శాఖ మంత్రి నారాయణ, సీఆర్డీఏ కమిషనర్, ఇతర ఉన్నతాధికారులు ఈ సమావేశంలో పాల్గొన్నారు. సీఆర్డీఏ సమావేశం వివరాలను మంత్రి నారాయణ మీడియాకు తెలిపారు. రాజధాని నిర్మాణాలకు సీఆర్డీఏ ఆమోదం తెలిపిందని వెల్లడించారు. ఏపీ అసెంబ్లీని 103 ఎకరాల్లో భారీ స్థాయిలో నిర్మించాలని నిర్ణయించినట్టు తెలిపారు.. అసెంబ్లీ సమావేశాలు లేనప్పుడు ప్రజలకు ప్రవేశం కల్పించి, టవర్ పై నుంచి మిగతాది 2లో...




## జై శ్రీరామ్ నినాదాలు చేయడం ఎలా నేరపూరిత చర్య?

మసీదు లోపల నినాదాలు చేసిన వారిని ఎలా గుర్తించారు?

ఫిర్యాదుదారున్ని ప్రశ్నించిన సుప్రీంకోర్టు



న్యూఢిల్లీ, ,డిసెంబర్16ఆంధ్ర ప్రగతి :
జై శ్రీరామ్ నినాదాలు చేయడం నేరపూరిత చర్య ఎలా అవుతుందని సుప్రీంకోర్టు సోమవారం ప్రశ్నించింది. మసీదు లోపల నినాదాలు చేశారనే ఆరోపణలతో ఇద్దరు వ్యక్తులపై విచారణను కొట్టివేస్తూ కర్ణాటక హైకోర్టు ఇచ్చిన తీర్పుపై అప్పీల్‌ను మిగతాది 2లో...

# లోక్‌సభ ముందుకు నేడు జమిలి బిల్లు

(మొదటి పేజీ తరువాయి)

ప్రవేశ పెట్టనున్నట్లు ముందుగా వార్తలు వచ్చాయి. అయితే తాజాగా రివైజ్ చేసిన లోక్‌సభ బిజినెస్ జాబితాలో వీటిని తొలగించారు. లోక్‌సభ కార్యదర్శి విడుదల చేసిన రివైజ్డ్ జాబితాలో సోమవారం ఈ రెండు బిల్లులకు సంబంధించిన అజెండాను పెట్టలేదు. దీంతో ఈ బిల్లులు నేడు సభ ముందుకు రాలేదు. మంగళవారం ఈ బిల్లులు లోక్‌షభ ముందుకు రానున్నట్లు ప్రభుత్వ వర్గాలను ఊటంకిస్తూ జాతీయ మీడియా పేర్కొంది. దేశవ్యాప్తంగా అన్ని రాష్ట్రాల అసెంబ్లీలకు, లోక్‌సభకు, స్థానిక సంస్థలకు ఒకేసారి ఎన్నికలను నిర్వహించడమే జమిలి ఎన్నికల ప్రధాన ఉద్దేశం. వాస్తవానికి మన దేశంలో జమిలి ఎన్నికల నిర్వహణ కొత్తదేమీ కాదు. 1952లో తొలి సాధారణ ఎన్నికలు మొదలుకొని, 1967 వరకు లోక్‌సభకు, రాష్ట్రాల అసెంబ్లీలకు చాలావరకు ఒకేసారి ఎన్నికలు జరిగాయి. అయితే అనంతర కాలంలో సుస్థిర ప్రభుత్వాలు ఏర్పడకపోవడం, గడువుకు ముందే పలు రాష్ట్రాల శాసనసభలను బర్తరఫ్ చేయడం తదితర కారణాలతో జమిలి ఎన్నికలు పట్టాలు తప్పాయి. దీంతో లోక్‌సభ, అసెంబ్లీలకు వేర్వేరుగా ఎన్నికలు జరపడం మొదలైంది. ఈ క్రమంలో మోడీ అధికారంలోకి వచ్చిన తరవాత లోక్‌సభ, రాష్ట్ర అసెంబ్లీలకు ఏకకాలంలో ఎన్నికల నిర్వహణకు ఉద్దేశించిన 'ఒకే దేశం-ఒకే ఎన్నిక' ప్రణాళికకు శ్రీకారం చుట్టారు. ఎట్టకేలకు పార్లమెంట్ ముందుకు ఈ బిల్లు రానుంది. దీనికోసం ప్రతిపాదించిన 129వ రాజ్యాంగ సవరణ బిల్లు సహా మరో బిల్లును కేంద్రం మంగళవారం లోక్‌సభ లో ప్రవేశపెట్టనుంది. జమిలి ఎన్నికల నిర్వహణపై అనేక అనుమానాలు నెలకొన్నవేళ దీనిపై విస్తృత సంప్రదింపుల కోసం బిల్లులను జాయింట్ పార్లమెంటరీ కమిటీ (ఏఖఅ)కి పంపించాలని స్పీకర్ ఓం బిర్లాను కేంద్రమంత్రి అభ్యర్థించనున్నారు. అనంతరం దీనిపై ప్యానెల్ కమిటీ ఏర్పాటుకు సభ్యులను ప్రతిపాదించాలని సభాపతి పార్టీలను కోరనున్నారు. సాయంత్రానికి కమిటీ సభ్యులను ప్రకటించే అవకాశం ఉంది. పార్లమెంట్‌లో పార్టీల సంఖ్యాబలం ఆధారంగా కమిటీలో వారికి చోటు దక్కుతుంది. అంటే అతిపెద్ద పార్టీ అయిన భాజపా నుంచి ఒక ఎంపీ కమిటీ ఛైర్మన్‌గా ఉంటారు. తొలుత ఈ ప్రతిపాదిత కమిటీకి 90 రోజుల సమయం కేటాయిస్తారు. అవసరాన్ని బట్టి ఆ తర్వాత దాన్ని పొడిగిస్తారు. లోక్‌సభ, అసెంబ్లీ ఎన్నికలతో పాటే స్థానిక సంస్థల ఎన్నికలనూ నిర్వహించాలని మాజీ రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ ఆధ్వర్యంలోని కమిటీ ప్రభుత్వానికి సిఫార్సు చేసిన సంగతి తెలిసిందే. ఈనేపథ్యంలో జమిలి ప్రణాళికకు ఇటీవల కేంద్ర మంత్రివర్గం ఆమోదం తెలిపింది. స్థానిక సంస్థల ఎన్నికల విషయాన్ని ప్రస్తుతానికి పక్కనబెట్టి.. లోక్‌సభ, అసెంబ్లీ ఎన్నికల కోసం రూపొందించిన రెండు బిల్లులను కేంద్ర కేబినెట్ ఈనెల 12న ఆమోదించింది. వీటిని ఈ పార్లమెంట్ సమావేశాల్లోనే లోక్‌సభ ముందుకుతీసుకురావాలని కేంద్రం కృతనిశ్చయంతో ఉంది. ప్రస్తుత శీతాకాల సమావేశాలు ఈనెల 20తో ముగియనున్నాయి.

# రాజధాని నిర్మాణాలకు సీఆర్డీఏ ఆమోదం

(మొదటి పేజీ తరువాయి)

అమరావతి నగరం మొత్తం చూసేలా డిజైన్ చేస్తున్నామని చెప్పారు. రూ.24,276 కోట్లతో ట్రంక్ రోడ్లు, లే అవుట్లు, ఐకానిక్ బిల్డింగ్ లు నిర్మించనున్నామని వివరించారు. 151 కిలోమీటర్ల మేర ట్రంక్ రోడ్ల నిర్మాణానికి అథారిటీ నుంచి అనుమతి లభించిందని వెల్లడించారు. 42.3 ఎకరాల్లో హైకోర్టు నిర్మిస్తున్నామని, 55 మీటర్ల ఎత్తుతో హైకోర్టు నిర్మాణం ఉంటుందని, హైకోర్టు నిర్మాణం కోసం రూ.1,048 కోట్లు కేటాయిస్తున్నట్టు మంత్రి నారాయణ వెల్లడించారు. 17,03,433 చదరపు అడుగుల్లో బేస్ మెంట్, టెర్రస్ లతో కూడిన 47 టవర్ బిల్డింగ్ లు నిర్మిస్తున్నామని... ఈ టవర్లకు అయ్యే ఖర్చు 4,608 కోట్లు అని వివరించారు. ఈ నెలాఖరుకు దాదాపుగా అన్ని టెండర్లు ఖరారవుతాయని, జనవరి నుంచి రాజధాని నిర్మాణాలు పూర్తి స్థాయిలో ప్రారంభిస్తామని మంత్రి నారాయణ చెప్పారు. మొత్తం రాజధాని నిర్మాణానికి రూ.62 వేల కోట్లు ఖర్చవుతుందని తెలిపారు. వైసీపీకి బురద చల్లడం తప్ప ఇంకేమీ చేతకాదని, ఈ ధరలు ఖరారు చేసింది సీఆర్డీఏ కాదని, గ్రూప్ ఆఫ్ సీఈలు కూర్చుని రేట్లు ఫైనలైజ్ చేస్తారని నారాయణ స్పష్టం చేశారు.

# జై శ్రీరామ్ నినాదాలు చేయడం ఎలా నేరపూరిత చర్య?

(మొదటి పేజీ తరువాయి)

సమీక్షిస్తూ న్యాయమూర్తులు పంకజ్ మిథాల్, సందీప్ మెహతా ఈ అంశాన్ని లేవనెత్తారు. మసీదు లోపల 'జై శ్రీరామ్' నినాదాలు చేసిన ఇద్దరు వ్యక్తులపై విచారణను రద్దు చేసిన కర్ణాటక హైకోర్టు ఆదేశాలను సవాలు చేస్తూ సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలైంది. దీనిపై విచారణ చేపట్టిన భారత అత్యున్నత న్యాయస్థాన ధర్మాసనం ఈ మేరకు వ్యాఖ్యలు చేసింది. హైదర్ అలీ సిఎం దాఖలు చేసిన పిటిషన్‌పై సుప్రీంకోర్టు విచారణ జరిపింది. ఒక నిర్దిష్ట మతపరమైన పదబంధాన్ని లేదా పేరును అరుస్తుంటే అది ఎలా నేరం అని బెంచ్ ప్రశ్నించింది. మసీదు లోపలికి వచ్చి నినాదాలు చేసిన వారిని ఎలా గుర్తించారని సుప్రీంకోర్టు ఫిర్యాదుదారుని ప్రశ్నించింది. విచారణ సందర్భంగా, పిటిషనర్ తరఫున హాజరైన సీనియర్ న్యాయవాది దేవదత్ కామత్‌ను సుప్రీంకోర్టు ధర్మాసనం ప్రశ్నించింది. ఈ ప్రతివాదులను ఎలా గుర్తిస్తారు? అవన్నీ సీసీటీవీలో రికార్డయ్యాయని అంటున్నారు. లోపలికి వచ్చిన వ్యక్తులను ఎవరు గుర్తించారని బెంచ్ ప్రశ్నించింది. భారతీయ శిక్షాస్మృతిలోని సెక్షన్ 503 లేదా సెక్షన్ 447లోని నిబంధనలను అభియోగాలు తాకడం లేదని హైకోర్టు గుర్తించిందని ధర్మాసనం పేర్కొంది. భారతీయ శిక్షాస్మృతిలోని సెక్షన్ 503 క్రిమినల్ బెదిరింపులకు సంబంధించిందని, అయితే సెక్షన్ 447 నేరపూరిత అతిక్రమణకు శిక్షను సూచిస్తుందని సుప్రీంకోర్టు పేర్కొంది. ఫిర్యాదును ప్రస్తావిస్తూ, ఎఫ్ఐఆర్ నేరాల ఎన్‌సైక్లోపీడియా కాదని కామత్ అన్నారు. మసీదులోకి ప్రవేశించిన అసలు వ్యక్తులను మీరు గుర్తించగలిగారా? దీనిపై రాష్ట్ర పోలీసులు వివరణ ఇవ్వాల్సి ఉంటుందని కామత్ అన్నారు. దీనిపై ధర్మాసనం పిటిషన్ కాపీని రాష్ట్రానికి ఇవ్వాలని పిటిషనర్‌ను కోరగా, కేసు తదుపరి విచారణను 2025 జనవరికి వాయిదా వేసింది. అంతకుముందు సెప్టెంబర్ 13న, ఈ కేసులో ఇద్దరు వ్యక్తులపై క్రిమినల్ ప్రొసీడింగ్‌లను కర్ణాటక హైకోర్టు రద్దు చేసింది. ఎవరైనా 'జై శ్రీరామ్' అంటూ నినాదాలు చేస్తే ఏ వర్గానికి చెందిన వారి మనోభావాలను ఎలా దెబ్బతీస్తారన్నది అర్థం కావడం లేదని కర్ణాటక హైకోర్టు తన ఉత్తర్వుల్లో పేర్కొంది. ఈ ఘటనలో ఎలాంటి ప్రజా విఘాతం లేదా ఎలాంటి చీలిక ఏర్పడినట్లు ఎలాంటి ఆరోపణలు లేవని వ్యాఖ్యానించింది. ఐపిసి సెక్షన్ 506 ప్రకారం నేరపూరిత బెదిరింపు నేరానికి పాల్పడినట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న వ్యక్తి ఎవరో కూడా ఫిర్యాదుదారు చూపలేదని ఫిర్యాదులో పేర్కొన్నారు. మసీదులోకి ప్రవేశించి మతపరమైన నినాదాలు చేశారనే ఆరోపణలతో ఇద్దరు వ్యక్తులు దాఖలు చేసిన పిటిషన్‌పై కర్ణాటక హైకోర్టు ఈ ఆదేశాలు జారీ చేసింది. ఈ కేసులో తనపై నమోదు చేసిన ఎఫ్ఐఆర్, ప్రొసీడింగ్‌లను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ సంఘటన 2023 సెప్టెంబర్ 24న జరిగింది. పుత్తూరు సర్కిల్‌లోని కడప పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశామని పేర్కొన్నారు. కొందరు గుర్తు తెలియని వ్యక్తులు మసీదులోకి ప్రవేశించి 'జై శ్రీరామ్' నినాదాలు చేయడంతో బెదిరింపులకు దిగారని ఫిర్యాదుదారు ఆరోపించారు. ఎలాంటి ఆరోపణ చేసిన నేరాలకు సంబంధించిన ఆధారాలు లేకుండా, పిటిషనర్‌లపై విచారణ కొనసాగించడం చట్టపరమైన దుర్వినియోగం అవుతుందని, న్యాయపరమైన అనుచితానికి దారి తీస్తుందని హైకోర్టు నిర్ధారించింది.

# 2026 అక్టోబర్ నాటికి పోలవరం పూర్తి

(మొదటి పేజీ తరువాయి)

దెబ్బతిన్న డయాఫ్రమ్ వాల్ పనులు స్థానంలో కొత్త డయాఫ్రమ్ వాల్ పనులను జనవరి, 2వ తేదీన చేపట్టనున్నామని, అందుకు అవసరమైన యంత్ర సామాగ్రిని ఇంజనీరింగ్ అధికారులు సిద్ధం చేస్తున్నారన్నారు. డయాఫ్రమ్ వాల్ నిర్మాణ పనులు 2026, మార్చ్ నెల నాటికి పూర్తిచేస్తామని ఇంజనీరింగ్ అధికారులు చెబుతున్నారని, కానీ 2025, డిసెంబర్ నాటికి పూర్తిచేయవలసిందిగా కోరుతూ లక్ష్యాన్ని నిర్దేశించామన్నారు. ఈసి ఆర్ ఎఫ్ గ్యాప్ 1 పనులు ఫిబ్రవరి, 2026 నాటికి, గ్యాప్ 2 పనులు 2027 డిసెంబర్ లోగా పూర్తి చేస్తామన్నారు గాని, ముందుగానే పూర్తి చేయవలసిందిగా ఇంజనీరింగ్ అధికారులను కోరుతూ లక్ష్యాలను నిర్దేశించామన్నారు. ప్రాజెక్ట్ సివిల్ పనులను 2026 మే, , జూన్ నాటికి పూర్తి చేస్తే ఒక సీజన్ ను కోల్పోకుండా ఉంటామని, 2026 నుండి ప్రాజెక్ట్ లో నీటి నిల్వ ఉండేలా చూడాలని ఇంజనీరింగ్ అధికారులను కోరామన్నారు. ప్రాజెక్ట్ కుడికాల్వ, ఎడమ కాల్వ కనెక్టివిటీ పనులు 2026, జూన్ లోగా పూర్తి చేయాలనీ, స్పిల్ ఛానల్ పనులు 2026, జూన్ నాటికి పూర్తి చేయాలన్నారు. నిర్మాణ పనులను అవసరమైన అనుమతులను త్వరితగతిన తీసుకువచ్చేలా ఇంజనీరింగ్ అధికారులు కృషి చేయాలని ఆదేశించడం జరిగిందన్నారు. 2014 నుండి 2019 తమ ప్రభుత్వ కాలంలో 72 శాతం పనులు పూర్తి చేశామని, గత ప్రభుత్వం కేవలం 3. 84 శాతం మాత్రమే పనులు పూర్తి చేసిందన్నారు.

గత ప్రభుత్వం చేసిన తప్పిదాల కారణంగా ప్రాజెక్ట్ నిర్మాణ ఖర్చులో 2400 కోట్ల రూపాయలు దుర్వినియోగం అయ్యాయన్నారు. ఆంధ్ర రాష్ట్రానికి పోలవరం ప్రాజెక్ట్ ప్రాముఖ్యతని కేంద్ర ఆర్థిక శాఖ



మంత్రికి తెలియజేసి, మొదటి దశలో 41 . 15 లెవెల్ నిర్మాణానికి మొదటి దశలో 12 వేల 157 కోట్ల రూపాయలు సాధించామన్నారు. వాటిలో 2345 కోట్ల రూపాయలు కేంద్ర ప్రభుత్వం చేసిందన్నారు. పోలవరం ప్రాజెక్టు నిర్మాణం వలన 7 లక్షల ఇరవై ఏడు వేల ఎకరాలు కొత్త ఆయకట్టు తో పాటు, మరో 23 లక్షల ఎకరాలకు స్థిరీకరణ జరుగుతుందన్నారు. 28 లక్షల మందికి త్రాగునీరు, 960 మెగా వాట్ల విద్యుత్ తో పాటు, విశాఖపట్నం పారిశ్రామిక అవసరాలకు, ప్రజలకు త్రాగునీటికీ 23 టీఎంసి ల నీరు అందుబాటులోకి వస్తుందన్నారు. , అందించవచ్చన్నారు. నదులు అనుసంధానంలో భాగంగా ఇప్పటికే కృష్ణా డెల్టాకు పట్టిసీమ ద్వారా గోదావరి నీటిని అందించామన్నారు. అదేవిధంగా కృష్ణా నది నుంచి నాగార్జునసాగర్ కుడి మెయిన్ కెనాలకు, గొల్లపల్లి రిజర్వాయర్ వల్ల బనగచర్ల కు నీటిని అందించే పరిస్థితి ఏర్పడుతుందన్నారు. ఉత్తరాంధ్ర సంబంధించి వంశధార ప్రాజెక్టుకు అవసరమైన అన్ని కార్యాచరణ ప్రతిపాదన సిద్ధం చేస్తున్నామన్నారు. పోలవరం.. వంశధార ప్రాజెక్టులు పూర్తయితే రాష్ట్రంలోని అన్ని జిల్లాలకు కరువు రహిత జిల్లాలుగా రూపొందుతాయన్నారు. 2014 -19 ప్రాజెక్టు అభివృద్ధి కొరకు పగలు, రాత్రి తేడా లేకుండా పనిచేశానని, ప్రాజెక్ట్ ను క్షేత్రస్థాయిలో 28 సార్లు పరిశీలించి, 82 సార్లు వర్చువల్ గా సమీక్షించనున్నారు. అప్పర్, లోయర్ డాం గ్యాప్ 1, , గ్యాప్ 2, లోకి గోదావరి వరద నీరు పెద్ద ఎత్తున వచ్చి 200 మీటర్లు దెబ్బతిన్నదన్నారు. దీనివల్ల 2400 కోట్లు అదనంగా ఖర్చు అవుతుందన్నారు. అప్పట్లో రు. 440 కోట్లతో పూర్తి చేస్తే , ప్రస్తుతం 990 కోట్లు ఖర్చుగా పరిస్థితికి చేరుతుందన్నారు. సాండ్ ఫిల్లింగ్ కి రు.350 కోట్లు అవుతుందన్నారు. దీని వలన 2400 కోట్లుఅదనంగా అవుతుందన్నారు. గతంలో రు.8242 కోట్ల నిధుల వస్తే.. రు.2342 కోట్ల రూపాయల నిధులను మళ్లించారన్నారు. ఇప్పటి వరకు ప్రాజెక్టు నిర్మాణ పనులు 76.79 శాతం పూర్తయ్యాయన్నారు. ప్రాజెక్ట్ నిర్మాణం పై నిపుణులతో 2 రోజులు వర్క్ షాప్ నిర్వహించడం జరిగిందన్నారు. డయాఫ్రమ్ వాల్ నిర్మాణం కొద్దిగా పూర్తి కావలసి ఉందని, తరవాత వచ్చిన ప్రభుత్వం వచ్చిన వెంటనే ప్రాజెక్ట్ కాంట్రాక్టర్ ను మార్చివేయడంతో సకాలంలో పనులు పూర్తి కాకపోవడంతో, 2020లో వచ్చిన అతి పెద్ద వరదల కారణంగా డయాఫ్రమ్ వాల్ పూర్తిగా దెబ్బతిన్నదన్నారు. ఇది గత ప్రభుత్వం చేసిన పెద్ద తప్పిదమన్నారు. మంత్రులు నిమ్మల రామానాయుడు, కొలుసు పార్థసారథి, నాదెండ్ల మనోహర్, ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్, శాసనసభ్యులు చిర్రీ బాలరాజు, డాక్టర్ కామినేని శ్రీనివాస్, మద్దిపాటి వెంకటరాజు, కొలికపూడి శ్రీనివాసరావు, పితాని సత్యనారాయణ, బడేటి రాధాక్రిష్నయ్య (చంటి), బత్తుల బలరామకృష్ణ, జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి, జాయింట్ కలెక్టర్ పి . ధాత్రిరెడ్డి, జలవనరుల శాఖ సలహాదారు ఎం. వెంకటేశ్వరరావు, ప్రాజెక్ట్ ఇంజనీరింగ్ అధికారులు ప్రభృతులు పాల్గొన్నారు.

# నేటి నుంచి అంగన్‌వాడీల్లో ఆధార్ క్యాంపులు

(మొదటి పేజీ తరువాయి)

ఆధార్ కార్డులు లేని చిన్నారులు అందరికి నమోదు చేసేందుకు డిసెంబర్ 17 నుంచి రెండు వారాల పాటు ప్రత్యేక క్యాంపుల్ని నిర్వహించాలని నిర్ణయించారు. ఏపీలో ఆధార్ నమోదు కోసం నిర్వహిస్తున్న ప్రత్యేక క్యాంపులతో పూర్తి స్థాయి ఫలితాలు రాకపోవడంతో మరికొన్ని రోజుల పాటు గ్రామ, వార్డు సచివాలయాల్లో క్యాంపులను కొనసాగించాలని నిర్ణయించారు. ఈ ఏడాది నవంబర్‌లో నిర్వహించిన క్యాంపుల్లో కొందరి వివరాలను నమోదు చేశారు. ఈ క్యాంపుల తర్వాత కూడా మరో 12లక్షల మందికి ఆధార్ కార్డులు లేవని తెలియడంతో పూర్తి స్థాయిలో ఆధార్ నమోదు పూర్తి చేయాలని నిర్ణయించారు. డిసెంబర్ 17వ తేదీ మంగళవారం నుంచి 20వ తేదీ వరకు నాలుగు రోజుల పాటు రాష్ట్ర వ్యాప్తంగా క్యాంపుల్ని సచివాలయాల పరిధిలో నిర్వహిస్తారు. డిసెంబర్ 26వ తేదీ నుంచి 28వ తేదీ వరకు మరోసారి అంగన్ వాడీ కేంద్రాల్లో ఆధార్ నమోదు కార్యక్రమాలను నిర్వహిస్తారు. ప్రతి ఒక్కరిని ఆధార్ పరిధిలోకి తీసుకురావాలని రాష్ట్ర ప్రభుత్వం సచివాలయాలకు జారీ చేసిన ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. నవంబర్‌లో నిర్వహించిన క్యాంపుల్లో కేవలం 64,441మందిని మాత్రమే నమోదు చేశారు. ఇంకా దాదాపు 11లక్షల మంది ఆధార్‌కు దూరంగా ఉన్నారు. రాష్ట్రంలోని 26 జిల్లాల్లో ఆధార్ నమోదు క్యాంపుల్ని అంగన్ వాడీ కేంద్రాల్లో నిర్వహిస్తారు. ఆధార్ నమోదు క్యాంపుల కోసం ప్రత్యేక క్యాంపుల్ని నిర్వహిస్తున్నందున సిబ్బందికి అదనపు విధుల విషయంలో మినహాయిపు ఇవ్వాలని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. అప్పుడే పుట్టిన వారి నుంచి ఆరేళ్ల లోపు వయసున్న ప్రతి ఒక్కరిని ఆధార్ నమోదు చేయాలని సూచించారు. గ్రామ, వార్డు సచివాలయాల్లో పంచాయితీ సెక్రటరీ గ్రేడ్ 6, డిజిటల్ అసిస్టెంట్లను ఆధార్ క్యాంపులకు కేటాయించాలని సూచించారు. జిల్లాల వారీగా చూస్తే కర్నూలులో 10694, ప్రకాశంలో 82369, అనంతపురంలో 75287, అల్లూరి సీతారామజు జిల్లాలో 72259, తిరుపతిలో 63,381, ఎస్పీఎస్సార్ నెల్లూరులో 62,847, పల్నాడులో 52,407, తూర్పు గోదావరిలో 49,189, ఏలూరులో 43,524, శ్రీ సత్యసాయిలో 43,355, శ్రీకాకుళంలో 38,321, వైఎస్సార్ జిల్లాలో 38,547, ఎన్టీఆర్ జిల్లాలో 36,577, గుంటూరులో 36,321, నంద్యాలలో 34,660, అనకాపల్లిలో 31,422, కృష్ణాలో 31,421, బాపట్లలో 31,386, అన్నమయ్యలో 28,528, కోనసీమలో 27,452, పార్వతీపురంలో 26,139, చిత్తూరులో 27,859, విజయనగరంలో 25,666, పశ్చిమలో 25,423, విశాఖలో 18,990మంది ఆధార్ కార్డులు లేవని గుర్తించారు.

# పోలవరంపై చంద్రబాబు అబద్ధాలు

(మొదటి పేజీ తరువాయి)

నాలుగు సార్లు ముఖ్యమంత్రిగా పనిచేసిన చంద్రబాబు, అనేక అబద్ధాలు చెబుతున్నారు.. అసలు పోలవరాన్ని ప్రారంభించింది కట్టాలనుకున్నది దివంగత నేత వైయస్ రాజశేఖర్ రెడ్డి అని.. కానీ, పోలవరాన్ని తానే కడుతున్నట్లుగా చంద్రబాబు కథలు చెబుతున్నారు.. కేంద్రం కట్టాల్సిన ప్రాజెక్టుని, బతిమిలాడి మేం కడతామని చెప్పి తీసుకున్నారు? ఇది చారిత్రాత్మక తప్పిదం అంటూ ఫైర్ అయ్యారు.. స్పిల్ వే గేట్లు కూడా అమర్చామని అబద్ధం చెపుతున్నారు.. ఈ అబద్దాలు వింటే ప్రజలు నవ్విపోతారు.. స్పిల్ వే పూర్తి చేసింది వైసీపీ, స్పిల్ వే గేట్లు పెట్టింది వైసీపీ.. ఒక రేకు తీసుకువచ్చి అక్కడ పెడితే, స్పిల్ వే గేట్లు అమర్చినట్లు కాదు అని హితవు చెప్పారు అంబటి రాంబాబు.. వైసీపీ చేసిన పనిని, మీరు చేసినట్లుగా చెబుతున్నారు.. కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత అంతర్జాతీయ సైంటిస్టుల బృందం వచ్చింది.. 2014 ? 19 మధ్య పోలవరం కట్టడంలో తప్పులు జరిగాయని, అంతర్జాతీయ నిపుణుల కమిటీ తేల్చిందన్నారు. అసలు, డయాఫ్రమ్ వాల్ కొట్టుకుపోవడానికి కారణాలేంటి..? కాపర్ డ్యామ్‌లు కట్టకుండా, డయాఫ్రంవాల్ కట్టడం చారిత్రాత్మక తప్పిదం అన్నారు. మీరు చేసిన తప్పిదం వల్లే మళ్లీ 900 కోట్లతో డయాఫ్రం వాల్ కట్టాల్సి వస్తుంది.. దీనికి బాధ్యుడు చంద్రబాబు అని వ్యాఖ్యానించారు.. అయితే, పచ్చి అబద్దాలు ఆడే ప్రయత్నం చంద్రబాబు చేశారని దుయ్యబట్టారు.. టీడీపీ, చంద్రబాబు అసమర్థత, అవగాహన రాహిత్యం వల్లే పోలవరం ప్రాజెక్టు దెబ్బతిందన్న ఆయన.. నదిని డైవర్ట్ చేయకుండా ఏ దేశంలోనైనా ప్రాజెక్టులు కడతారా..? అని నిలదీశారు.. వేరే దేశాల్లో అయితే ఇలాంటి తప్పులకు ఉరి శిక్షలు వేస్తారు అని హెచ్చరించారు అంబటి రాంబాబు. గతంలో పోలవరంలో అవినీతి జరిగిందని ప్రధాని నరేంద్ర మోడీయే చెప్పారని వ్యాఖ్యానించారు అంబటి.. పోలవరాన్ని ఏటీఎం కింద వాడుకుంటున్నారని చంద్రబాబుపై మోడీ ఆరోపించారు? పోలవరానికి నిధులు తెస్తుంటే, పొత్తుల పేరుతో వచ్చే నిధులుకు అడ్డం పడ్డారు.. కరోనా నేపథ్యంలో మూడు సంవత్సరాలు కూలీలు దొరకకపోయినా, ప్రత్యామ్నాయ మార్గాలలో, నదిని డైవర్ట్ చేసి ,స్పిల్ వే పూర్తి చేసిన ఘనత వైసీపీదే అన్నారు. చంద్రబాబు పోలవరాన్ని 2027కి పూర్తి చేస్తామని చెప్తున్నారు.. 2018 పూర్తి చేస్తామన్న చంద్రబాబు మాటలు ఏమయ్యాయి..? అన్న్÷ర్ అయ్యారు.. కేంద్రం మొదటి దశకు 12 వేల కోట్ల రూపాయలు విడుదల చేసింది.. ఆ నిధుల విడుదల వెనక ఓ కుట్ర ఉంది.. 41.15 కు మాత్రమే ఈ ప్రాజెక్టును పరిమితం చేయడానికి చంద్రబాబు ఒప్పందం కుదుర్చుకున్నారు.. రెండవ దశ నిర్మాణాలు ఉండవు.. ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ ఎగ్గొట్టడానికి జరుగుతున్న కుట్ర ఇది అంటూ సంచలన ఆరోపణల చేశారు.. నిమ్మల రామానాయుడు పచ్చ చొక్కా వేసుకొని పిచ్చి మాటలు మాట్లాడుతున్నాడు.. చంద్రబాబు 100 అబద్దాలు ఆడితే, నిమ్మల రామానాయుడు, 102 అబద్దాలు ఆడుతున్నాడు.. ఇలాంటి అబద్దాలు ఆడితే ప్రయోజనం లేదన్నారు మాజీ మంత్రి అంబటి రాంబాబు..

# ధనుర్మాస ఉత్సవాలు ప్రారంభం

తిరుమలగుడివాడ మెయిల్, డిసెంబర్ 16:

ఆలయాల్లో ధనుర్మాసం ప్రారంబం అయ్యింది. ప్రతిరోజూ వైష్ణవాలయాల్లో గోదాదేవి పాశురాలు పఠిస్తారు. వణికిస్తున్న చలిలో ప్రజలంతా ఉదయాన్నే లేచి తలస్నానమాచరించి ధనుర్మాస పూజలు ప్రారంభించారు. వైష్ణవాలయాల్లో పాశురాలు జపించి గోదాదేవికి ప్రత్యేక పూజలు చేశారు. ధనుర్మాసం భోగి పండగ వరకు ఉంటుంది. రోజూ గోదాదేవికి భక్తులు పూజలు చేస్తారు. ఆఖరి రోజున అంటే భోగి పండగ నాడు గోదాశ్రీరంగనాథుల కల్యాణం నిర్వహించి పూజను ముగిస్తారు. మధ్యలో వచ్చే ముక్కోటి ఏకాదశి నాడు ఉపవాస దీక్షలు చేస్తారు. అది ఈసారి డిసెంబల్ 26న వచ్చింది. సంక్రాంతి వేడుకలు ప్రారంభానికి సూచికగా ధనుర్మాసనం ప్రారంభం రోజునే నెల గంట మోగుతుంది. ఇవాల్టి నుంచే గ్రామాల్లో హరిదాసుల కీర్తనలు వినిపిస్తాయి. డూడూ బసవన్న విన్యాసాలు కనిపిస్తాయి. ఇంటి ముంగిట రంగవల్లులు దర్శనమిస్తాయి. సూర్యుడు మకరరాశిలోకి ప్రవేశించే వరకు కాలాన్ని ధనుర్మాసంగా చెబుతారు. ఈ టైంలో సూర్యుడు ధనుస్సులోకి ప్రవేశిస్తాడు దాన్ని సూచించేలా ఆలయాల్లో గంటను మోగిస్తారు. దీన్నే నెల గంట అంటారు. అప్పటి నుంచి ప్రతి రోజూ వైష్ణవ ఆలయాల్లో వేకువ జామున 4గంటల నుంచి పూజలు చేస్తారు. తిరుమలలోని వెంకటేశ్వర స్వామి ఆలయం, యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహ స్వామి వారి దేవస్థానంలో కూడా ధనుర్మాస ఉత్సవాలు ఘనంగా నిర్వహిస్తారు. యాదగిరిగుట్ట ఆలయంలో ఉదయం నుంచి 30 రోజుల పాటు ఉదయం 5 గంటలకు తిరుప్పావై నిర్వహిస్తారు. జనవరి 13న గోదా కళ్యాణం, 14 న ఒడిబియ్యం కార్యక్రమంతో జరగుతుంది. తిరుమల వెంకటేశ్వర స్వామి దేవస్థానంలో ఏడాది పొడవునా సుప్రభాత సేవను తెల్లవారుజామున సమర్పించినప్పటికీ ఈ నెల రోజుల పాటు మాత్రం సుప్రభాతం కాకుండా తిరుప్పావై పారాయణం చేస్తారు. తనను తాను ద్వాపర యుగానికి చెందిన శ్రీదేవి చిన్న విగ్రహం పక్కనే ఉన్న శ్రీ వేంకటేశ్వర స్వామివారి వక్షస్థలంపై ధనుర్మాసం చివరి వరకు బంగారు చిలుకను అలంకరిస్తారు. తిరుప్పావై పూర్తిగా ఏకాంతంగా పఠిస్తారు. ధనుర్మాస సమయంలో భగవంతుడికి సహస్ర నామార్చన కోసం పవిత్రమైన తులసికి బదులుగా బిల్వ ఆకులను ఉపయోగిస్తారు. పవిత్ర ధనుర్మాసాన్ని జనవరి 13వ తేదీ వరకు తిరుపతితోపాటు దేశవ్యాప్తంగా 232 కేంద్రాల్లో తిరుప్పావై ప్రవచనాలు చేయనున్నారు. టీటీడీ ఆళ్వార్ దివ్యప్రబంధ ప్రాజెక్టు ఆధ్వర్యంలో ఏర్పాట్లు చేసింది. తిరుపతిలోని అన్నమాచార్య కళామందిరం, కెటి రోడ్డులోని శ్రీ వరదరాజస్వామివారి ఆలయంలో తిరుప్పావై ప్రవచనాలు పారాయణం చేశారు. భాగవతం దశమ స్కందంలో చెప్పినట్టు 12 మంది ఆళ్వారులలో ఒకరైన శ్రీ గోదాదేవి ధనుర్మాసం వ్రతం చేశారు. ఈ వ్రతం చేయడం వల్ల దేశం సమృద్ధిగా, సుభిక్షంగా ఉంటుంది. ద్వాపరయుగంలో గోపికలు ఈ వ్రతాన్ని ఆచరించి శ్రీకృష్ణుని కృపకు పాత్రులయ్యారని చెబుతారు. ఈ వ్రతం ఎలా చేయాలనే విషయాన్ని శ్రీ గోదాదేవి 30 పాశురాలతో కూడిన తిరుప్పావై దివ్యప్రబంధాన్ని లోకానికి అందించారు. భగవంతునికి సేవ చేయడమే ఈ తిరుప్పావై సారాంశం. ఈ వ్రతం ఒకరు చేయడం కంటే అందరినీ కలుపుకుని చేస్తే ఫలితం ఉంటుందని పండితులు చెబుతారు . ఈ సంప్రదాయం ప్రకారం దేశవ్యాప్తంగా గల అన్ని వైష్ణవ దేవాలయాల్లో తిరుప్పావై శాత్తు మొర నిర్వహించడం ఆనవాయితీగా వస్తోంది.

ప్రతి అక్షరం ప్రజాహితం
ఆంధ్రప్రగతి
తెలుగు దినపత్రిక
మంగళవారం 17 డిసెంబర్ 2024

# ప్రజా సమస్యలను మానవతా కోణంలో పరిష్కరించండి.!

## -పిజిఆర్ఎస్ లో స్వీకరించిన 187 ఫిర్యాదులు. -జిల్లా కలెక్టర్ శ్రీమతి రాజకుమారి గణియా.

ఆంధ్ర ప్రగతి నంద్యాల, డిసెంబర్ 16:
రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ప్రజా సమస్యల పరిష్కార వేదికలో స్వీకరించిన ప్రతి ఫిర్యాదుపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవడంతోపాటు మానవతా కోణంలో ఆలోచించి పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్లోని పిజిఆర్ఎస్ హాలులో ప్రజా సమస్యల పరిష్కార వేదికలో సమీక్ష నిర్వహించి, జిల్లా నలుమూలల నుంచి వచ్చిన ప్రజల నుండి ఫిర్యాదులను స్వీకరించారు. జిల్లా కలెక్టర్ తో పాటు జాయింట్ కలెక్టర్ సి. విష్ణుచరణ్, డిఆర్ఓ రాము నాయక్, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు, జిల్లా అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కార వేదికలో ప్రజల సమస్యలను సావధానంగా విని పరిష్కరించే దిశలో అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. రెండు రోజులపాటు జరిగిన కలెక్టర్ల సదస్సులో రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రస్తావించిన అంశాలపై కలెక్టర్ అధికారులకు దిశా నిర్దేశం చేశారు. సాగునీటి సంఘాల ఎన్నికలు విజయవంతం చేసిన ఇరిగేషన్




రెవెన్యూ అధికారులను కలెక్టర్ అభినందించారు. పిజిఆర్ఎస్ ద్వారా స్వీకరించిన ప్రతి సమస్యను మానవతా కోణంలో ఆలోచించి గడువులోగా ప్రజలు సంతృప్తి చెందే స్థాయిలో పరిష్కారం చూపాలన్నారు. స్వీకరించిన ప్రతి ఫిర్యాదుకు రసీదు ఇవ్వడంతో పాటు సమస్య పరిష్కారానికి చివరి వరకు వేచి చూడకుండా గడువులోపే పరిష్కరించాలన్నారు. గడువులోపు నాణ్యతగా పరిష్కరించకపోవడం వల్లే జిల్లా ప్రగతి కుంటుపడుతోందన్నారు. క్షేత్రస్థాయి సిబ్బంది బాధ్యతతో విధులు నిర్వహించాలన్నారు. నగరవనం, నగర వాటికల ఏర్పాటుకు స్థలాలను అన్వేషించాలని ఆర్డీఓలను ఆదేశించారు.
ప్రతి శాఖలో ప్రాజెక్టు మానిటరింగ్ యూనిట్ ఏర్పాటు చేశామని ఇందులో చురుకైన, బాధ్యత కలిగిన అధికారులను నియమించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ప్రజాభివృద్ధికి సంబంధించి అన్ని శాఖల సమాచారం సమీకృతం చేసి ప్రజలకు మెరుగైన సేవలు అందించాలన్నారు. జిల్లాలో జరిగే అన్ని శాఖల కార్యకలాపాలపై ప్రభుత్వం నిఘా పెట్టిందని ప్రభుత్వ ఆదేశాల మేరకు జాగ్రత్తగా పనులు చేసుకోవాలని కలెక్టర్ సూచించారు. కేంద్ర ప్రభుత్వం ఈనెల 19 నుండి 24వ తేదీ వరకు (గుడ్ గవర్నెన్స్ వీక్) సుపరిపాలన వారోత్సవాలు నిర్వహిస్తోందని ఈ మేరకు ప్రజా సర్వీసులకు సంబంధించి ఎలాంటి పెండింగ్ లేకుండా క్లియర్ చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. అనంతరం ఇంధన పరిరక్షణ - విద్యుత్ ఆదా సంబంధిత అంశాల గోడపత్రికలను కలెక్టర్, జాయింట్ కలెక్టర్, సంబంధిత విద్యుత్ అధికారులు ఆవిష్కరించారు.

**పిజిఆర్ఎస్ ద్వారా స్వీకరించిన కొన్ని సమస్యలు**

1) డోన్ మండలం రాయదుర్గం గ్రామ కాపురస్తురాలు కావేరమ్మ తన జీవనోపాధికి గేదెలు, ఆవులతో పాడి నిర్వహించుకునేందుకు రుణం మంజూరు చేయించాల్సిందిగా కోరుతూ జిల్లా కలెక్టర్ కు దరఖాస్తును సమర్పించుకున్నారు.
2) వెలుగోడు మండల కేంద్రానికి చెందిన రాజేంద్ర



తాను కొన్ని సంవత్సరాల నుండి వెలుగోడు అటవీ ప్రాంతం నుండి వెదురు బొంగులు తెచ్చుకొని బుట్టలు, గంపలు, తడికెలు చేసుకొని జీవనోపాధి చేసుకునేవాడిననీ.... ప్రస్తుతం ఫారెస్ట్ డిపార్ట్మెంట్ వారు అడివిలోకి అనుమతించడం లేదని అడివిలోకి వెళ్లేందుకు అనుమతి ఇవ్వాలని కోరుతూ జిల్లా కలెక్టర్ కు దరఖాస్తును సమర్పించుకున్నారు.
ఇంకా ఈ కార్యక్రమంలో 187 మంది అర్జీదారులు తమ సమస్యల పరిష్కారానికి జిల్లా కలెక్టర్ కు అర్జీలు సమర్పించారు. ఈ సమస్యలన్నీ వితిన్ ఎస్ఎల్ఏ లోగా పరిష్కరించాలని సంబంధిత అధికారులకు ఎండార్స్ చేస్తూ కలెక్టర్ ఆదేశాలు జారీ చేశారు.

# రాష్ట్రస్థాయి రోప్ జంపులో ప్రతిభ కనబరిచిన విద్యార్థిని అభినందించిన డీఈవో






ఆంధ్ర ప్రగతి నంద్యాల డిసెంబర్ 16: రిపబ్లిక్ డే సెలబ్రేషన్స్ పురస్కరించుకొని ముందస్తుగా శ్రీ శాంతినికేతన్ విద్యాసంస్థలలో జరుగుతున్న సాంస్కృతిక కార్యక్రమాలను పరిశీలించడానికి వచ్చిన నంద్యాల జిల్లా విద్యాశాఖ అధికారి శ్రీ జనార్దన్ రెడ్డి ఇటీవల అనంతపురం జిల్లా కదిరి తాలూకా ఒడిసి గ్రామంలో నిర్వహించిన రాష్ట్రస్థాయి జంప్ రోప్ పోటీల యందు అతి ఉత్తమ ప్రతిభ కనబరచి జాతీయస్థాయి పోటీలకు ఎంపికైన శ్రీ శాంతినికేతన్ విద్యాసంస్థల క్రీడాకారుల జట్టును అభినందించడం జరిగింది. అంతేగాక జాతీయ స్థాయి పోటీలకు ఎంపిక కాబడిన ఈ జట్టు భవిష్యత్తులో జైపూర్ నందు జరగబోవు పోటీల యందు పాల్గొనడం జరుగుతుంది. కాగా ఇదే శ్రీ శాంతినికేతన్ విద్యాసంస్థలకు చెందిన విద్యార్థి ఆర్. రిషిక్ నగేష్ అంతర్జాతీయ స్థాయి జంప్ రోప్ పోటీలకు ఎంపిక కావడం గర్వించదగ్గ విషయం. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన అభినందన సభలో శ్రీ శాంతినికేతన్ విద్యాసంస్థల చైర్మన్ శ్రీ సుధాకర్ మాట్లాడుతూ.. తమ విద్యార్థి జాతీయస్థాయి మరియు అంతర్జాతీయ స్థాయి పోటీలకు ఎంపికై తమ పాఠశాలకు , నంద్యాల జిల్లాకు మాత్రమే కాక ఆంధ్ర రాష్ట్రానికే వన్నె తేవడం తమకు ఎంతో గర్వకారణం అన్నారు. ఈ పోటీల్లో తమ విద్యార్థుల అసాధారణ ప్రతిభ వారిని జాతీయస్థాయిలో ప్రాతినిధ్యం వహించేలా చేసిందన్నారు. ఇలాంటి విజయాలు విద్యార్థుల భవిష్యత్తు ఉద్యోగ కల్పనకు ఎంతగానో తోడ్పడుతాయి అన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

# సిపిఐ నాయకుడు సీనియర్ న్యాయవాది కామ్రేడ్.డి.ఖాసిం సాహెబ్ ఆకస్మిక మృతి.



ఆంధ్ర ప్రగతి డోన్ డిసెంబర్ 16:
డోన్ పట్టనానికి చెందిన సిపిఐ నాయకులు సీనియర్ న్యాయవాది కామ్రేడ్.డి.ఖాసిం సాహెబ్ (55) గుండెపోటుతో ఆకస్మికంగా మృతి చెందారు.ఆయన మృతికి సిఐటియు జిల్లా కార్యదర్శి టి.శివరాం,సిపిఎం పార్టీ సీనియర్ నాయకులు జి.కొండయ్య,రైతు సంఘం మండల అధ్యక్షులు బి.నాగమద్దయ్య సంతాపం వ్యక్తం చేశారు.విషయం తెలుసుకున్న వారు సోమవారం స్థానిక సిపిఐ కార్యాలయం దగ్గరకు చేరుకొని మృతుని భౌతిక కాయానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.అనంతరం వారు మాట్లాడుతూ కామ్రేడ్.డి.ఖాసిం సాహెబ్ గారు విద్యార్థి నాయకునిగా విద్యార్థుల సమస్యలపై ఉద్యమాలు నిర్వహిస్తూ అంచెలంచెలుగా ఎదిగి సిపిఐ డోన్ మండల కార్యదర్శిగా ప్రజా సమస్యలపై అలుపెరుగని పోరాటాలు నిర్వహించిన గొప్ప నాయకుడని వారు కొనియాడారు.ఆయన ఆకస్మిక మరణం బాధాకరమని సిపిఐ పార్టీకి ప్రజా ఉద్యమాలకు తీరని లోటు అని ఆవేదన వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో వేణు కుమార్ రంగడు,నాగరాజు,చిన్న మద్దయ్య,మద్దిలేటి స్వామి,ప్రతాప్ తదితరులు పాల్గొని నివాళులు అర్పించారు.

# పేర్ని నాని సతీమణ ముందస్తు బెయిల్

## విచారణ 19కి వాయిదా వేసిన కోర్టు

విజయవాడ,ఆంధ్ర ప్రగతి డిసెంబర్ 16: వైసీపీ మాజీ మంత్రి పేర్ని నాని సతీమణి జయసుధ ముందస్తు బెయిల్ పిటిషన్ విచారణ ఈనెల 19కి వాయిదా పడింది. 185 టన్నుల రేషన్ బియ్యాన్ని మాయం చేశారనే అభియోగాలపై పేర్ని నాని సతీమణి జయసుధపై మచిలీపట్నం తాలుకా పోలీస్ స్టేషన్లో కేసు నమోదు అయ్యింది. ఈ కేసులో పోలీసులు అరెస్టు చేయకుండా తనకు ముందస్తు బెయిల్ మంజూరు చేయాలంటూ ఆమె గత శుక్రవారం జిల్లా కోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. బెయిల్ పిటిషన్ను తొమ్మిదవ అదనపు జిల్లా కోర్టుకు జిల్లా జడ్జి బదిలీ చేశారు. కాగా, నేడు విచారణ చేపట్టిన న్యాయస్థానం పోలీసుల నుంచి సీడీ ఫైల్ రాకపోవటంతో విచారణను ఈనె 19కి వాయిదా వేసింది. అయితే గత వారం రోజులుగా పేర్ని నాని కుటుంబం అజ్ఞాతంలోకి వెళ్లిపోయింది. ఆయన కుటుంబ సభ్యుల కోసం బందరు పోలీసులు విస్తృతంగా గాలిస్తున్నారు. నాని సన్నిహితుల కాల్ డేటాను సైతం పోలీసులు పరిశీలిస్తున్నట్టు తెలుస్తోంది.

# పోలీసు ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమానికి 96 ఫిర్యాదులు.!

## -విచారణ జరిపి చట్ట పరిదిలో న్యాయం చేస్తాం. -జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా.

ఆంధ్ర ప్రగతి నంద్యాల జిల్లా డిసెంబర్ 16:

నంద్యాల జిల్లా బొమ్మలసత్రం వద్ద గల జిల్లా పోలీస్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన "ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెసల్ సిస్టం) కార్యక్రమంలో నంద్యాల జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా ఫిర్యాదిదారుల నుంచి 96 ఫిర్యాదులను స్వీకరించారు. ఈ సందర్భంగా ప్రజల ఇచ్చిన ఫిర్యాదులపై పూర్తిస్థాయి విచారణ జరిపి పరిష్కరించే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు. చట్ట పరిధిలో చట్టపరంగా ఉన్న సమస్యలకు తక్షణమే పరిష్కారం చూపాలని , ఫిర్యాదులను మళ్ళీ పునరావృతం కాకుండా చూడాలని , నిర్ణీత గడువు లోపల ఫిర్యాదులను పరిష్కరించాలని, ఫిర్యాదుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించరాదని సంబంధిత అధికారులతో చట్ట పరిధిలో సమస్యలను సత్వరమే పరిష్కరించాలని ఆదేశించారు.
ఈ ఫిర్యాదులలో కుటుంబ కలహాలు, అత్తారింటి వేధింపులు, అన్నదమ్ముల ఆస్తి తగాదాలు మొదలగునవి ఉన్నాయి.
1)నంద్యాల మండలం చాపిరేవులలోని శిల్ప నగర్ కు చెందిన కుమార్ అనే వ్యక్తి నాకు ఉద్యోగం ఇప్పిస్తానని నమ్మ పలికి నా వద్ద నుండి 2,30,000/- వేల రూపాయలు డబ్బులు తీసుకుని ఉద్యోగం ఇప్పించకుండా డబ్బులు తిరిగి ఇవ్వకుండా మోసం చేశాడు నాకు న్యాయం చేయండని నంద్యాల




పట్టణంలోని సుమలత జిల్లా ఎస్పీ కి ఫిర్యాదు చేశారు.
2).గుర్తు తెలియని వ్యక్తులు మేము షాప్ క్లూస్ నుండి కాల్ చేస్తున్నాము. మీరు మొదటి విన్నర్ గా ఎంపిక చేయబడ్డారని,ప్రైజ్ మనీ కింద కారు వచ్చిందని చెప్పి నమ్మబలికి నా వద్ద నుండి 23,51,440/-లక్షల రూపాయలు ట్రాన్స్ఫర్ చేపించుకొని డబ్బులు ఇవ్వకుండా ,కారు ఇవ్వకుండా మోసం చేయడం జరిగిందని నాకు న్యాయం చేయండని పాణ్యం గ్రామానికి చెందిన రామకృష్ణ జిల్లా ఎస్పీ కి ఫిర్యాదు చేశారు.
3).నేను మా ఇంటి నిర్మాణంలో భాగంగా స్లాబ్ వేసుకొనిచుండగా గోడ పారులో భాగం ఉన్న నీకు భాగం లేదని మా బావ అబ్దుల్ రెహమాన్ అడ్డుపడుతున్నాడని నాకు న్యాయం చేయండని కోవెలకుంట్ల గ్రామానికి చెందిన %బా%. షంషూన్ జిల్లా ఎస్పీ కి ఫిర్యాదు చేశారు.
4).డోన్ మండలము చిన్నమల్కాపురం




,కమలాపురం గ్రామము భూముల యందలి సర్వే నెం. 735 యిందుపైకి య.4-76 సెంట్లు, సర్వే నెం. 732/2 యిందుపైకి య. 3-76 సెంట్లు విస్తీర్ణము గల భూమిని నాకు తెలియకుండా ఇతరులు ఫేక్ ఆధార్ కార్డు, ఫేక్ పాసుపుస్తకము సృష్టించి అక్రమ రిజిస్ట్రేషన్ చేయించుకున్నారని నాకు న్యాయం చేయండని డోన్ పట్టణానికి చెందిన దూదేకుల అలిమాబి జిల్లా ఎస్పీ కి ఫిర్యాదు చేశారు
ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ దూర ప్రాంతాల నుండి జిల్లా పోలీస్ కార్యాలయానికి రాలేని వారు ప్రతి సోమవారం మీకు దగ్గరలోని పోలీస్ స్టేషన్, సర్కిల్ ఆఫీస్, డిఎస్పి కార్యాలయాల్లో జరిగే "ప్రజా సమస్యల పరిష్కార వేదిక "కార్యక్రమంలో ఫిర్యాదు చేయవచ్చని వాటిని కూడా ఫిర్యాదులుగానే పరిగణించి సకాలంలో న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటామని జిల్లా ఎస్పీ తెలియజేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ తో పాటు అడిషనల్ ఎస్పీ ఎన్.యుగంధర్ బాబు పాల్గొన్నారు

# ఎస్ డి ఆర్ వరల్డ్ స్కూల్.. ఆకాంక్ష జూనియర్ కాలేజ్ యొక్క దశమ వార్షికోత్సవ వేడుకలలో పాల్గొన్న మంత్రి ఎన్ఎండి ఫరూక్.

## -ముఖ్యఅతిథిగా పాల్గొన్న హాస్యనటుడు పద్మశ్రీ బ్రహ్మానందం.






ఆంధ్ర ప్రగతి నంద్యాల డిసెంబర్ 16:
నంద్యాల పట్టణ శివారులో ఉన్న ఎస్ డి ఆర్ వరల్డ్ స్కూల్, ఆకాంక్ష జూనియర్ కాలేజ్ యొక్క దశమ వార్షికోత్సవ వేడుకలు ఘనముగా కన్నుల విందుగా విజయవంతముగా జరిగాయి. ఈ కార్యక్రమమునకు ముఖ్య అతిథులుగా రాష్ట్ర న్యాయశాఖ మరియు మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ మరియు చలనచిత్ర పరిశ్రమ ప్రముఖ హాస్య నటుడు విద్యావేత్త పద్మశ్రీ బ్రహ్మానందం పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా మంత్రి ఎన్ఎండి ఫరూక్ మాట్లాడుతూ విద్యార్థులు తమకు ఇష్టమైన కోర్సును ఎన్నుకొని అందులో ప్రతిభ కనబరచాలని అన్నారు. అలాగే ఈ కార్యక్రమములో 800 మంది విద్యార్థులు వివిధ సాంస్కృతిక కార్యక్రమాలలో పాల్గొనడం చాలా సంతోషంగా ఉందని. పదివేల మందికి పైగా తల్లిదండ్రులు పాల్గొనడం జరిగిందని,ఇంతటి అద్భుతమైన కార్యక్రమమునకు వచ్చినందుకు సంతోషాన్ని ప్రకటిస్తూ ఇంతటి చక్కని కార్యక్రమాన్ని మొదటి నుండి పర్యవేక్షించిన సంస్థ అధినేత శనివారపు కొండారెడ్డి గారికి ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పద్మశ్రీ బ్రహ్మానందం విద్యార్థులను మరియు తల్లిదండ్రులను ఉద్దేశించి మాట్లాడుతూ విద్యను విద్యార్థి ఇష్టంగా చదవాలి కానీ కష్టంగా చదవకూడదు, తల్లిదండ్రులు ఎవరూ కూడా తమ పిల్లల మీద మానసికమైన ఒత్తిడి కి గురి చేయవద్దని అన్నారు.ఈ కార్యక్రమంలో ఎస్వీఆర్ ఇంజనీరింగ్ కాలేజ్ చైర్మన్ వెంకటరామిరెడ్డి , మైన్స్ ఓనర్ దస్తగిరి రెడ్డి , జమ్మలమడుగు టిడిపి ఇన్చార్జ్ భూపేష్ రెడ్డి , గుండం శేషి రెడ్డి , పాఠశాల ప్రిన్సిపాల్ ఎస్ఎస్ విజయ్ శేఖర్ పాల్గొనడం జరిగింది.

# ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరిని లోక్ సభలో ప్రశంసించిన లోక్ సభ స్పీకర్ ఓం ప్రకాష్ బిర్లా.!

**-కరువు నుంచి రాయలసీమ రైతులు బయటపడడానికి ఏమైన చర్యలు తీసుచుంటున్నారా.?**

**-వాతావరణ మార్పుల ప్రాజెక్టు కొనసాగించి పాడి- పరిశ్రమ రైతులను ఆదుకోండి.**


**-లోక్ సభలో నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి ప్రశ్నలు.**




ఆంధ్ర ప్రగతి నంద్యాల జిల్లా డిసెంబర్ 16:

తొలిసారి లోక్ సభకు ఎన్నికైన నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ బైరెడ్డి శబరి సమస్యలపై చక్కగా, నిర్మొహమాటంగా, ధైర్యంగా మాట్లాడడంపై సోమవారం లోక్ సభలో స్పీకర్ ఓం ప్రకాష్ బిర్లా ప్రసంశించడంతో లోక్ సభలో సభ్యులు బల్లలు తడుస్తూ హర్షం వ్యక్తం చేశారు. నిత్యం కరువు భారిన పడుతున్న రాయలసీమ రైతులను ఆదుకునేందుకు కేంద్ర ప్రభుత్వం ఏమైనా ప్రత్యామ్నాయ చర్యలు తీసుకుంటుందా అని సోమవారం లోక్ సభలో నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు, లోక్ సభ టీడీపీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ డాక్టర్ బైరెడ్డి శబరి ప్రశ్నించింది. రాయలసీమ రీజన్ లోని 54 మండలాలలో సకాలంలో వర్షాలు కురువక వేసిన పంట చేతికి వచ్చే పరిస్థితి లేదని, మా నంద్యాల జిల్లాలోని 29 మండలాల్లో 16 మండలాలను కరువు మండలాలుగా ప్రభుత్వం ప్రకటించిందని, కరువు నుంచి రాయలసీమ రైతులను బయటపడేచేందుకు కేంద్రం చర్యలు తీసుకుంటుందా అని ఎంపీ శబరి కోరింది. ఆంధ్రప్రదేశ్ లో 2016 న టీడీపీ ప్రభుత్వం వాతావరణ మార్పుల ప్రాజెక్టు ( క్లయిం మాటిక్ ఇంటన్స్ ప్రాజెక్టు ) ప్రవేశపెట్టి కరువు నుంచి రైతులను ఆదుకునేందుకు పాడి - పరిశ్రమ తీసుకోచ్చిందని, అయితే గత వైసీపీ ప్రభుత్వం ఈ ప్రాజెక్టును ఏమాత్రం పట్టించుకోకుండా మూలన పడేసిందని ఆ పాడి పరిశ్రమ ప్రాజెక్టును కేంద్ర ప్రభుత్వం కొనసాగించేలా ఏమైన చర్యలు తీసుకుంటుందా అని లోక్ సభలో ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి ప్రశ్నలు వేయగా కేంద్ర పర్యావరణ, అటవీ, వాతావరణ మార్పుల మంత్రి భూపేందర్ యాదవ్ సమాధానం ఇస్తూ పాడి పరిశ్రమ ప్రాజెక్టు నిరంతరం కొనసాగుతున్నదని, ఆంధ్రప్రదేశ్ లోని అనంతపురం, నెల్లూరు, విజయనగరం జిల్లాలలో ఈ ప్రాజెక్టు అమలులో ఉందని, వాటిని కొనసాగిస్తామని, కరువు రైతులకు కేంద్రం అండగా ఉంటుందన్నారు.

## రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయండి.




ఆంధ్ర ప్రగతి నంద్యాల డిసెంబర్ 16:ఈనెల 19న విజయవాడలో ఏపీ మెడికల్ కాంటాక్ట్స్ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ అనుబంధం 6 వ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని డోన్ ప్రభుత్వ హాస్పిటల్ లో శానిటైజర్ సిబ్బంది మరియు సెక్యూరిటీ సిబ్బందితో కలిసి విడుదల చేసిన మెడికల్ కాంటాక్ట్స్ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు మునెప్ప, ఏఐటీయూసీసీ జిల్లా ప్రధాన కార్యదర్శి సుంకయ్య , ఏఐటియుసి డోన్ తాలూకా కార్యదర్శి అబ్బాస్, మెడికల్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి శ్రీనివాసులు, సుశీలమ్మ తదితరులు పాల్గొని కరపత్రాలను విడుదల చేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విజయవాడలో జరగబోయేటువంటి రాష్ట్ర మహాసభలలో చర్చించి మెడికల్ కాంట్రాక్ట్ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ కు పని భద్రత కల్పించి, పనికి తగ్గట్టు వేతనాలు ఇవ్వాలని, పిఎఫ్ ఈఎస్ఐ సౌకర్యాలు సరింగా లేనందున వాటి సౌకర్యలు కల్పించాలని అంశాలను సాదించుకోవడానికి ఉద్యమం కార్యాచరణ రూపొందిస్తామని వారన్నారు. ఈ మహాసభల జయప్రదం కోసం నంద్యాల జిల్లాలోని అన్ని హాస్పిటల్ లో తిరిగి కార్మికులు పాల్గొని జయప్రదం చేయాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలోశానిటేషన్ సెక్యూరిటీ పాల్గొని విజయవంతం చేయాలని కోరుతున్నాం.

## దండే వెంకట్ నరేష్ బర్త్ డే వేడుకలలో పాల్గొన్న ఎన్ఎండి ఫిరోజ్.





ఆంధ్ర ప్రగతి నంద్యాల డిసెంబర్ 16:

కరుణామయ విద్యాసంస్థల డైరెక్టర్ ,ఎన్.ఎం.డి ఫిరోజ్ ఆప్తులు దండే వెంకట్ నరేష్ బర్త్ డే వేడుకల స్థానిక శ్యాం నగర్ నందు గల కరుణామయ విద్యాసంస్థలందు ఏర్పాటుచేసిన పుట్టినరోజు వేడుకల్లో ముఖ్యఅతిథిగా నంద్యాల టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్ పాల్గొని నిండు నూరేళ్లు జీవించి ఆనందాల వెల్లువలలో ఇలాంటి పుట్టినరోజు వేడుకలు ఎన్నో జరుపుకోవాలని దండే వెంకట్ నరేష్ ని ఆశీర్వదించడం జరిగింది. కరుణామయ విద్యాసంస్థల డైరెక్టర్ దండే వెంకట్ నరేష్ మాట్లాడుతూ నాయకులు, కార్యకర్తల ఎదుగుదలకు ఎన్ఎండి ఫిరోజ్ ఎంతో ప్రోత్సహిస్తారని, ఎల్లవేళలా అందుబాటులో ఉన్న ఫిరోజ్ లాంటి వ్యక్తి నంద్యాల పట్టణ ప్రజలకు అవసరమని కొనియాడారు. ఈ సందర్భంగా పాఠశాల చైర్మన్ దస్తగిరి మాట్లాడుతూ యువ నాయకులు ఎన్.ఎం.డి ఫిరోజ్ గారికి ఉజ్వల రాజకీయ భవిష్యత్తు ఉందని, నంద్యాల పట్టణ ప్రజలు ఎల్లవేళలా అందుబాటులో ఉండి, కష్ట సమయాలలో ఆదుకునే నాయకులను ఎల్లప్పుడూ ప్రోత్సహిస్తారని తెలిపారు.

## రోడ్డు ప్రమాదాలపై అవగాహన కార్యక్రమం.



ఆంధ్ర ప్రగతి నంద్యాల డిసెంబర్ 16: నంద్యాల పోలీసులు రోడ్డుప్రమాద నివారణ అవగాహన కార్యక్రమాలలో భాగంగా పట్టణంలో ఆటోరిక్షాలకు ప్రత్యేకమైన ట్రాఫిక్ పీఎస్ నంబర్లను కేటాయించే విధానాన్ని ప్రవేశపెట్టారు. ఈ కార్యక్రమం నంద్యాల జిల్లా ఎస్పీ , అధిరాజ్ సింగ్ రాణా మార్గదర్శకాల తో నంద్యాల డీఎస్పీ శ్రీనివాస రెడ్డి మరియు ట్రాఫిక్ సీఐ బి. మల్లికార్జున గుప్త మరియు ట్రాఫిక్ సిబ్బంది ఆధ్వర్యములో ప్రారంభించబడింది. ప్రయాణికుల సౌకర్యాన్ని పెంచడం మరియు ట్రాఫిక్ క్రమశిక్షణను ప్రోత్సహించడం దీని ప్రధాన ఉద్దేశ్యం.ట్రాఫిక్ పీఎస్ నంబర్ల ద్వారా ప్రయాణికులు ఆటోరిక్షాల వివరాలను సులభంగా గుర్తించగలుగుతారు. అదనంగా, ఈ విధానం ద్వారా అధికారులు వాహనాల పత్రాలు సరిగా వున్నవి అని నిర్ధరించు కోవచ్చు.ఇది ఆటో డ్రైవర్లలో బాధ్యత ను పెంపొందిస్తుంది, వాహనాల పర్యవేక్షణను మెరుగుపరుస్తుంది. ఈ డేటాను మూడు సంవత్సరాల పాటు సంరక్షించబడుతుంది. భవిష్యత్తులో నమోదు చేయబడని వాహనాలకు నంబర్లు కేటాయించే ఏర్పాటు కూడా ఉంది. ఈ కార్యక్రమంలో భాగంగా, ఆటో డ్రైవర్లకు మోటార్ వాహనాల చట్టం (ఎమ్వీ చట్టం) యొక్క నియమాలు మరియు నిబంధనలపై అవగాహన కల్పిస్తున్నారు. అలాగే, ట్రాఫిక్ నిబంధనలను ఉల్లంఘిస్తే కఠినమైన జరిమానాలు విధించబడతాయని హెచ్చరిస్తున్నారు. ఈ కార్యక్రమం నంద్యాల పోలీసుల ద్వారా రోడ్డుప్రమాద నివారణను మెరుగుపరచడం మరియు పట్టణంలో క్రమశిక్షణగల ట్రాఫిక్ వాతావరణాన్ని పెంపొందించడంలో ఒక ముందడుగుగా నిలుస్తుంది.

## తల్లి కూతుర్లను కాపాడి వారి కుటుంబ సభ్యులకు అప్పగించిన ఆత్మకూరు పోలీసులు.



ఆంధ్రప్రగతి ఆత్మకూరు డిసెంబర్ 16: ఆత్మకూరు మండలానికి చెందిన సిద్దాపురం గ్రామం నందు మేరీ మరియు ఈశ్వర్ భార్యాభర్తలు గొడవపడి మేరీ అనే అమ్మాయి తన సొంత పుట్టినిల్లు అయిన ఎస్ ఎన్ తాండ గ్రామానికి రావడం జరిగింది. మరల ఫోన్ నందు భార్యాభర్తలు గొడవపడి ఇంటి నుండి తన కూతుర్లను రేణుక వయసు 15 మరియు నవీన వయసు 8 సంవత్సరాలు లను తీసుకుని చనిపోతాను అని చెప్పి బయలుదేరి రాగా ఆ విషయాన్ని మేరి తల్లి మరియు భర్త ఈశ్వర్ ఆత్మకూరు పోలీస్ స్టేషన్ కి వచ్చి చెప్పగా వెంటనే స్పందించి ఎస్పీ మరియు ఆత్మకూరు డిఎస్పి ఆదేశాల మేరకు సెల్ఫోన్ లొకేషన్స్ ఆధారంగా ఆమె ట్రాక్ను కనుగొని శ్రీశైలం నందు కనుక్కొని పట్టుకుని పోలీస్ స్టేషన్కు తీసుకుని వచ్చి కౌన్సిలింగ్ చేసి ఆమె తల్లికి అప్పగించడమైనది.

# సోలార్ ప్లాంట్ కు భూమి పూజ చేసిన ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ.

**కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకుడు భార్గవ్ రామ్, ఆళ్లగడ్డ నియోజకవర్గం జనసేన పార్టీ సమన్వయకర్త మైలేరి మల్లయ్య, ఆళ్లగడ్డ బిజెపి ఇంచార్జి బోరెడ్డి లక్ష్మిరెడ్డి**





ఆంధ్ర ప్రగతి ఆళ్లగడ్డ డిసెంబర్ 16:

ఉయ్యాలవాడ మండలం గోవిందపల్లి గ్రామంలో 400 కోట్ల నిధులతో ఆళ్లగడ్డ చరిత్రలోనే మొట్టమొదటి సారిగా సోలార్ ఇండస్ట్రీ ప్లాంటును నిర్మించడం చాలా సంతోషకరంగా ఉందని ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ పేర్కొన్నారు.

మా అమ్మ శోభనాగిరెడ్డి జయంతి నా కొడుకు వీర నాగిరెడ్డి పుట్టినరోజు సందర్భంగా ఈ ఇండస్ట్రీ కి భూమి పూజ చేయడం అనేది చాలా సంతోషంగా ఉంది ఆళ్లగడ్డ చరిత్రలో ఇది గుర్తుండిపోయే రోజు ఎన్నికల ముందు ప్రచారంలో భాగంగా 5000 మందికి ఉద్యోగాలు ఇప్పిస్తానని నేను హామీ ఇవ్వడం జరిగింది. ఈ మాట విని చాలామంది ఎన్నో రకాలుగా అనుకున్నారు కానీ ఆరు నెలలు పూర్తి అవ్వకముందే సోలార్ ప్రాజెక్టును ఆళ్లగడ్డకు తీసుకురావడం జరిగింది ఇందులో 300 మందికి పైగా ఉద్యోగ అవకాశాలు కూడా కల్పిస్తున్నారు.

ఆంధ్రప్రదేశ్ అంతట కంపెనీవారు పదిచోట్ల ఈ సోలార్ ప్లాంట్ నిర్మాణం కోసం సీఎం చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ తో, లోకేష్ తో మాట్లాడగా ఆ పది సోలార్ ప్లాంట్లలో ఆళ్లగడ్డకు ఒకటి రావడం అనేది ఆళ్లగడ్డ నిరుద్యోగ యువతీ యువకులకు మంచి శుభవార్తఆళ్లగడ్డలో జరుగుతున్న అభివృద్ధి వైసిపి నాయకులు ఎప్పుడూ మాట్లాడరు ఏమైనా అంటే గొడవలు దౌర్జన్యాలు జరుగుతున్నాయి అంటున్నారు రైతులు పండించే మంచి పంటల గురించి మాట్లాడరు ఫ్యాక్షన్ నుంచి రైతులుగా మారిన ప్రజల గురించి మాట్లాడు కేవలం ఎప్పుడు వాళ్ల స్వార్థం కోసం బురదజల్లే మాటలే మాట్లాడుతారు.రైతులకు అన్యాయం జరిగిందంటూ వైసీపీ నాయకులు కలెక్టర్ ను కలశారు అక్కడికి వెళ్లిన వారందరూ రైతుల భూముల లాక్కున్నవారు నాసిరకం సీడ్ ఇచ్చినవారు రియల్ ఎస్టేట్లో మోసం చేసిన వారే తప్ప ప్రతిపక్ష హోదా కలిగిన వారు ఎవరూ లేరు. గతంలో ఎమ్మెల్యేగా ఉన్న వైసిపి నాయకుడు ఏమి చేతకాక మీరు ఏమైనా చేసుకోండి నాకు కమిషన్ ఇస్తే చాలు అంటూ అంగన్వాడి పాలు గుడ్లు అన్నింటిలోనూ కమిషన్ తీసుకొని ఈరోజు ఏం మాట్లాడకుండా ఉన్నాడు ఏం పని పాట లేని ఒకరు ఈరోజు మీడియా ముందుకు వచ్చి మాట్లాడుతున్నారు.ఆళ్లగడ్డ ప్రజలకు నేను చెప్పేది ఒకటే ఆళ్లగడ్డలో నిరుద్యోగ యువతీ యువకులు ఎవరు లేకుండా చూసుకుంటామని మాట ఇచ్చిన ప్రకారం హామీలన్ని నెరవేరుస్తామని ఈ ఇండస్ట్రీ ఇక్కడకి వచ్చినందుకు సహకరించిన సీఎం చంద్రబాబు నాయుడుకుడిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్,మంత్రి లోకేష్ కు మా ధన్యవాదాలు.

# ఆరోగ్యకరమైన ఆహారము జీవనశైలి విధానంపై అవగాహన సదస్సు






ఆంధ్ర ప్రగతి నంద్యాల డిసెంబర్ 16:

నంద్యాల శ్రీ రామకృష్ణ డిగ్రీ కళాశాల నందు అనారోగ్యకరమైన ఆహారము - మనిషి జీవితం జీవిత శైలికి వాటిపై అవగాహన మరియు అనువాటిపైన ఉన్నత విద్యాసంస్థలు ఎలా ప్రమోట్ చేయాలి అనే వాటి పైన అవగాహన సదస్సు జరగడం జరిగింది. ఈ కార్యక్రమంలో కళాశాల చైర్మన్ గారు కళాశాల డైరెక్టర్ సి జి. హేమంత్ రెడ్డి గారు అధ్యాపక బృందం పాల్గొన్నారు.కళాశాల అధ్యాపకురాలు ఎస్. వెంకటరావు మాట్లాడుతూ.. ప్రతి వ్యక్తి తన జీవిత శైలిలో కావాల్సిన ఆహారాన్ని ఎంతో ఆరోగ్యకరంగా తీసుకోవాలని లేకపోతే ఆరోగ్యం నశించే అవకాశం ఉంటుందని అందుకే మన పెద్దవాళ్ళు చెప్పినట్టు ఆరోగ్యమే మహాభాగ్యం అనే నినాదని అనుసరిస్తూ ప్రతి ఒక్కరు కూడా వాటి జీవనశలిలో మంచి ఆహారాన్ని కలిగి ఉండాలని అప్పుడు మాత్రమే పౌష్టిగా ఆయన ఆరోగ్యకరమైన జీవితాన్ని గడపగలరని తెలిపారు.

ముఖ్య అతిథిగా విచ్చేసిన డాక్టర్. తేజస్విని ఉప్పు గారు మాట్లాడుతూ నిజానికి ఈరోజు ఈ కార్యక్రమం చేయడానికి , ఒక ముఖ్య విషయాలను అందించడం పట్ల నాకు చాలా చాలా సంతోషంగా ఉందని నా వృత్తిలో అత్యుత్తమ భాగం మరియు నాకు ఇష్టమైన భాగం అని, ఆరోగ్యకరమైన ఆహారాల అమ్మకాలు మరియు ఆరోగ్యకరమైన ఆహారాన్ని ప్రోత్సహించడ అనే విషయాన్ని తెలియజేయడానికి, కుడివైపుక ఏదైనా పోషక వ్యతిరేక పోషకాలు, మన ఆరోగ్యకరమైన జీవనశైలిని నిర్వహించడానికి అన్యాయమైన స్థాయిగా పరిగణించబడతాయి. కాబట్టి నా ఆరోగ్యకరమైన జీవనశైలి రుచిగా ఉంటుంది. కాబట్టి మరొక అవకాశంగాకార్బోహైడ్రేట్ ప్రొటీన్లు, ఆరోగ్యకరమైన పెంపుడు జంతువులు తో గడపడం మానేసిన నేటి పిల్లలు టీవీ లకు మొబైల్ ఫోన్ లను వాడటం ఎక్కువగా జరుగుతుందని అందుకే సాధారణంగా ఆర్గాన్ ఫుడ్స్ పైన మల్లుతున్నారని కానీ అవి అంత ఆరోగ్యకరం కాదు.మరి మీరు ఎప్పుడైనా ప్రాక్టికల్ ఫుడ్స్ చూసారా? ఎరుపు రంగు లో ఉంటుంది ఇది ఆరోగ్యానికి అంత మంచిది కాదు ముఖ్యగాగర్భిణీ స్త్రీలలో ల్యాప్టాప్ వాడకం మంచిది కాదు.

కావలసినవి. కాబట్టి ప్రతి మనిషి కొన్ని సూత్రాలు వ్యక్తిగతంగా పాటించాలని పిల్లలు ఫుడ్స్ ప్లాంట్ను ప్యాక్ చేస్తారు న్యూట్రిషన్ టేబుల్ పదార్థాలు.ఎందుకంటే వీటిలో అనారోగ్య కారకాల చాల ఎక్కువగా ఉంటాయనితెలిపారు. ఒక డాక్టరు గా నేను చాల విషయాలు గమనించి మీకు ఈ విషయాలను తెలుపుతున్నాను అని ఆహార రంగులు, కృత్రిమ రుచులు గా ఆహారాన్ని వాడటం ఆపేయాలని,కేవలం కొవ్వు కణాల బాటిల్ మాగ్నెట్, ఐస్ క్రీం వంటి హైపోథాలమిటీని వాడకూడదని తెలిపారు.విద్యార్థులను మీ ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకొని హెల్తీ ఫుడ్ తీసుకుంటే హెల్తీగా ఉండడం ఆలోచనతోటి ఈ కార్యక్రమమని ఏర్పాటు చేయబడినది తేజస్విని చెప్పడం జరిగింది.

కళాశాల చైర్మన్ ప్రొఫెసర్ జి. రామకృష్ణ రెడ్డి మాట్లాడుతూ మొదటి గా ముఖ్యఅతిథిగా విచ్చేసి విద్యార్థులకు అవగాహన కలిపిస్తున్న తేజస్విని కి హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. ఇంకా చక్కగా అర్థం చేసుకోగలుగుతే మీ వయసు అన్ హెల్తి ఫుడ్ తగ్గించడం వల్ల మన మన వయసు ఇంకా 25 సంవత్సరాలు ఎక్కువ పెంచుకోగలము మీరు చాలా ఎక్కువగా గమనించాల్సిన మరియు అమలు చేయాల్సిన సబ్జెక్ట్ అని హెల్తి ఫుడ్ అంటే ఉదయం లేవగానే మొలకలు కానీ వెజిటేబుల్స్ కానీ తీసుకోవడం వలన బాడీ హెల్తీగా ఉంటుంది సో ప్రజెంట్ ఉన్న రోజుల్లో మార్నింగ్ టిఫిన్ గా మ్యాగీ నూడుల్స్ అనేక రకముల మసాలా ఫుడ్స్ తినడం వలన ఉన్న రోజుల్లో లేనిపోని రోగాలు మొత్తం మనం బాడీలో చోటు చేసుకున్నాయి మనం ఒక రోజు ఫుడ్ తినకపోతే మనిషికి ఎక్కువగా నష్టం కలగకపోవచ్చు కానీ వాటి స్టాన్నని అనారోగ్య పదార్థాల తినడము వలన శరీరం తన మెట్బొలీజన్ని తగ్గిస్తుందని తెలిపారు. అంతే కాకుండా బైట దొరికే ఫుడ్స్ వలన వారు ఉపయోగించే వాటిపైన సరైన అవగాహన లేకపోవడం వలన సమయం లేదు అనే కారణం వల్లనో త్వరగా కావలనానో మనం తీసుకుంటున్నామని అలాకాకుండా చాలా స్వచ్ఛమైన ఫుడ్ ను తీసుకుని ఆరోగ్యంగా ఉండాలి అని తెలిపారు.కళాశాల విద్యార్థులు కూడా ఈ కార్యక్రమం పైన వారి అభిప్రాయాలు తెలిపారు..

చివరగా ముఖ్య అతిథిగా పాల్గొన్న డాక్టర్. తేజస్విని ఉప్పు ని కళాశాల చైర్మన్ ప్రొఫెసర్ జి. రామకృష్ణ రెడ్డి, డైరెక్టర్ జి. హేమంత్ రెడ్డి ఘనంగా సన్మానించారు ఈ కార్యక్రమం లో అతిథులతో పాటు అధ్యాపక బృందం వెంకటరావు, దివ్యాలతాఎం. కరుణ , విధ్యార్థులు పాల్గొని విజయవంతం చేసారు.